
www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 2 డిసెంబర్ 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్

కోనసీమ

గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత



భూమి పూజలో పాల్గొన్నఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-అయినవిల్లి

గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు శుక్రవారం ముక్తేశ్వరం శ్మశానవాటికకు రూ.19 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం నల్లచెరువు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు నూతన వంట పాత్రలను సిబ్బందికి అందించారు. ముందుగా ఎంఎల్ఎ అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, వైస్ ఎంపిపి బయ్య చిన్నబాబు, విఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ గుత్తుల నాగబాబు, ఎఎంసి ఛైర్మన్ వేటుకూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి

▸ కలెక్టర్ హిమాన్షు శుక్లా



ఆత్రేయపురంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా, అధికారులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఓటు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, అలాగే 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ఆయన శుక్రవారం సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ మరియు ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్‌కార్యక్రమంలో భాగంగా కలువ రేవులో జరిగిన ఓటరు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. లొల్ల లాకుల నుంచి ఆత్రేయపురం కాలువరేవు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్య డెల్టా కాలువలో నిర్వహించిన ఈతల పోటీలను మరియు పడవ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డాన్స్ మరియు కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పడవలపై మరియు బ్రిడ్జిపై కాలువ రెండు వైపుల గట్లపై ఓటు హక్కు గురించి ప్లకార్డులతో అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మనకు జవాబుదారీగా ఉండే వారిని ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. . పోటీల్లో పాల్గొన్న వారికి ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపిడిఒ నాతి బుజ్జి, మండలం పరిపాలన అధికారి టివి.సురేందర్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

ఓటర్లు తమ ఓట్లను పరిశీలించుకోవాలి

రామచంద్రపురం రామచంద్రపురం అసెంబ్లీ నియోజక వర్గం లోని ఓటర్లు తమ ఓటు నమోదు, ఓటర్ల లిస్టులో తమ పేర్లను పరిశీలించుకోవాలని ఆర్‌డిఒ సుధాసాగర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మార్పు చేర్పులకు సంబంధించి డిసెంబర్2, 3 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఓటరు నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాన్ని శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ స్టేషన్ వద్ద సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. అక్కడ బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటారని తెలియజేశారు. నియోజక వర్గంలోని 3 మండలాల్లోను పోలింగ్ బూత్ లు ఉన్నాయని ఆయా ప్రాంతాల ఓటర్లు తమ ఓట్లు పరిశీలించు కోవాలని కోరారు. ఇంట్లో ఒకరు వెళ్ళినా కుటుంబ సభ్యుల ఓట్లు వున్నాయో లేవో తెలుసుకోవచ్చునన్నారు. కొత్త ఓటు నమోదుకు ఫారం-6 లోను, ఓటు తొలగింపు, ఒక వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్నవారికి, శాశ్వత బదిలీ అయిన వారి కోసం ఫారం-7 ను తీసుకుని వివరాలు నమోదు చేసి ఇవ్వాలన్నారు. ఓటరు లిస్టులోని అన్ని రకాల సవరణలతో పాటు ఓట్ల బదిలీ చేసుకోవడానికి ఫారం-8 పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన ఎన్నికల దరఖాస్తులతో పాటు సంబంధిత రికార్డులు జతచేసి బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలన్నారు.నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.

2,3 తేదీల్లో ఓట్ల నమోదు, సవరణలు

మండపేట నియోజక వర్గంలోని ఓటర్లు తమ ఓటు నమోదు, ఓటర్ల లిస్టులో మార్పు చేర్పులకు సంబంధించి 2, 3 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తహశీల్దార్ తంగెళ్ల రాజేశ్వరరావు తెలిపారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాన్ని రేపు ఎల్లుండి అనగా శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ స్టేషన్ల సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. నియోజక వర్గంలోని మూడు మండలాల్లోను పోలింగ్ బూత్ లు ఉన్నాయని ఆయా ప్రాంతాల వారిగా ఓటర్లు అంతా వెళ్లి తమ ఓట్లు పరిశీలించు కోవాలని కోరారు. రెండ్రోజుల పాటు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

కపిలేశ్వరపురం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇంఛార్జి తహశీల్దార్, డిటి.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ -2024 జనవరి లో భాగంగా ప్రత్యేక ఓటు నమోదు శిబిరాల కోసం మండల స్పెషల్ అధికారులను నియమించామన్నారు. దీనిలో భాగంగా జనవరి 18 సంవత్సరాలు నిండిన యువతీ , యువకులకు ఓటు హక్కు కల్పించుట, ఓటర్ కార్డులో ఫోటో సరిగ్గా లేకున్నా , అడ్రస్ లో డోర్ నెంబరు, పేరు మార్పులు చేయడం, జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు ఆయా సమయాల్లో పోలింగ్ కేంద్రాల్లో అందుబాటు లో ఉండి దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. వివిధ పార్టీలకు చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

వరి దిగుబడి ఆశాజనకం

1,42 లక్షల ట్రిక్ టన్నుల అంచనా దిగుబడి

ఎడి నాగేశ్వరరావు



కె.గంగవరం పాండినపల్లిలో మాట్లాడుతున్న ఎఒ రవికుమార్

ప్రజాశక్తి-మండపేట

ఆలమూరు సబ్ డివిజన్ పరిధిలో వరి దిగుబడి ఆశాజనకంగా ఉందని ఎడి కె..నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆలమూరు డివిజన్ పరిధిలో ఆలమూరు, మండపేట, రాయవరం మండలాలు ఉండగా వీటిలో 56,104 ఎకరాల్లో వరి పంటను రైతులు వేశారని అయితే ఇప్పటివరకు 48,520 ఎకరాల్లో కోతలు పూర్తయయన్నారు. 26,021 మెట్రిక్ టన్నుల ధాన్యం భరోసా కేంద్రాల ద్వారా సేకరించగా 22,000 మెట్రిక్ టన్నులు రైతులు నేరుగా అమ్ముకున్నారన్నారు. ఈ సీజన్లో 1,42,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడిగా వస్తుందని అంచనావేశామన్నారు. ఎకరానికి 35 నుంచి 40 బస్తాలు పండిందన్నారు. రబి పంటకు రైతులు సిద్ధం కావాలన్నారు. నవంబర్ నెలాఖరు, డిసెంబర్ మొదటి వారం నాటికి ఆకుముడులు, వెదజల్లే ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. డిసెంబర్ నెల నెలాఖరు నాటికి వరి నాట్లు వేసుకోవాలన్నారు.

నెలాఖరుకు నాట్లు పూర్తి చేయాలి

రామచంద్రపురం రైతులంతా నెలాఖరుకు దాళ్వా సంబంధించిన వెదజల్లే కార్యక్రమం లేదా నాట్లు వేసే కార్యక్రమంపూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి తెలిపారు. ఆయన కె. గంగవరం మండలంలోని పాండినపల్లిలో జరిగిన దాళ్వా రైతుల అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతులు వీలైనంతవరకు కాలువ శివారు ఉన్న భూములు, మెరక భూములకు తొలకరిలోనే నీరు ఇబ్బంది ఉన్న భూముల్ని గుర్తించి వాటిలో ప్రత్యామ్నయ పంటలు అయిన అపరాలు, పచ్చిరొట్ట పంటలు వేసుకోవాలన్నారు. రైతులందరూ డిసెంబర్ 31కి నాట్లు పూర్తి చేసుకుని మార్చి 31 తారీకు వరి కోతలు పూర్తి చేసుకునే ఆలోచనతో ముందుకు సాగడం మంచిదన్నారు. తుఫాను దృష్టిలో పెట్టుకొని పంటలను రోడ్లమీద ఆరబెట్టుకుంటున్న ధాన్యం, కోసుకున్న వరి పంటలన్నీ జాగ్రత్త చేసుకోవాలని ఆదివారం, సోమవారాల్లో వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు బండారు శ్రీరాములు, గ్రామ సర్పంచ్ చీకట్ల సునీతా గోపాలం, సొసైటీ అధ్యక్షులు వైట్ల అచ్యుత రామప్రసాద్, వైస్ ఎంపిపి నేతిపూడి మధుబాల వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

జగనన్న లే ఔట్లల్లో గృహనిర్మాణల లక్ష్యాలు పూర్తి చేయాలని ప్రత్యేకాధికారి జెవి.రామ్ మోహనరావు సూచింసారు. మామిడికుదురు మండల కార్యాలయం లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేసం నిర్వహించారు. గృహనిర్మాణాలను జనవరి 31 నాటికీ పూర్తి చెయాలిఉంది. నిర్మాణాల ప్రగతి ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఎఇ అయ్యప్పనాయుడు, ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, ఎపిఒ రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ శరణ్య, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి-మామిడికుదురు

పాశర్లపూడి పిఎసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ యువివి. సత్య నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు నెల్లి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ ఎమ్. త్రిమూర్తులు, చిక్కం బుజ్జిబాబు, సిఇఒ యర్రం సెట్టి ఏసురావు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

పరంజ్యోతి ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

విప్లవకారుడు గుర్రాల పరం జ్యోతి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ ఎమ్-ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. పరం జ్యోతి 18వ వర్ధంతి ద్రాక్షారామ వీరేశు గుళ్ల కాలనీలో నిర్వహించారు. పరం జ్యోతి స్తూపం వద్ద పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమా శంకర్,. పిడి ఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు బి.సిద్ధు తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు అంబటి కష్ణ, గుర్రాల పరం జ్యోతి సతీమణి దయమణి , వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ రాంబాబు, ద్రాక్షారామ దళిత ఐక్య వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టిన జగన్

▸ పాదయాత్రలో నారా లోకేశ్



సర్పవరం సభలో మాట్లాడుతున్న లోకేశ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడనిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తాళ్లరేవు మండలం చొల్లంగిపేట క్యాంప్ సైట్ నుంచి శుక్రవారం ప్రారంభమైన యువగళం పాదయాత్ర కాకినాడ రూరల్, సిటీ నియోజకవర్గాల్లో శుక్రవారం సాగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలని జగన్ కోరుకుంటున్నాడని, జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏటా ఇస్తామన్న 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదని, గ్రూప్-2 డిఎస్‌సి లేదని, ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసి స్టడీ సర్కిల్స్ మూసేశాడని, జిఒ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడని విమర్శించారు. కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద మత్స్యకారులు లోకేష్‌ను కలిసి ఇచ్చారు. వారితో మాట్లాడుతూ ఇక్కడ అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా దగా చేసిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రవాణా అధికారులు గ్రీన్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ రూపాల్లో వాహనాలను దోచేస్తున్నారని తనను కలవడానికి వచ్చిన లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వంలో పెంచిన పన్నులను సమీక్షించి లారీ ఓనర్లకు ఉపశమనం కలిగిస్తామన్నారు. గతంలో రూ.3వేలు ఉండే ట్యాక్స్ ను రూ.3,600కు పెంచి, గ్రీన్ ట్యాక్స్ రూ.6 వేలకు పెంచారని విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారినా నాలుగున్నరేళ్లుగా తట్టెడు మట్టికూడా పోయడం లేదన్నారు. కామాక్షిదేవి గుడివద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సాయంతం కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ నేతలు చేస్తున్న దోపిడీలను ఎండగట్టారు. అక్రమాలపై విమర్శలు గుప్పించారు. కాకినాడ సిటీ, రూరల్ ఎంఎల్ఎలపై తీవ్ర విమర్శలు చేశారు. రూరల్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తారని కన్నబాబుని ప్రజలు గెలిపించగా అభివద్ధి శూన్యమన్నారు అవినీతిలో జగన్‌ను మించిపోయేసరికి కన్నబాబు మంత్రి పదవి పోయిందన్నారు. కాంట్రాక్టులన్నీ కన్న తండ్రి, తమ్ముడే చేస్తున్నారన్నారు. ఏ పని జరగాలన్నా తండ్రికో, తమ్ముడుకో కప్పం కట్టాల్సిందేనని ఆరోపించారు. సెంటు స్థలాల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు.

ఎంఎల్ఎ తమ్ముడు వేధింపులు తట్టుకోలేక ఈ మధ్యే డాక్టర్ కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. కాకినాడ సిటీలో అభివద్ధి లేదని, ఎంఎల్ఎ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. సిటీని డ్రగ్స్, అవినీతి, భూకబ్జాలు, సెటిల్మెంట్స్, మద్యం అక్రమ రవాణా, పేకాట క్లబ్స్‌కు అడ్డాగా మార్చేశాడని ధ్వజమెత్తారు. స్మార్ట్ సిటీ నిధులు కాజేశాడన్నారు. పెన్షనర్స్ పారడైజ్‌ను గంజాయి పారడైజ్‌గా మార్చారన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులు ధ్వంసం చేశాడన్నారు.

5 వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

ప్రజాశక్తి-అమలాపురం

తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో మత్స్యకారులు ఈనెల 5వ తేదీ వరకు సముద్రంలో చేపలు వేటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ 4 సాయంత్రం నుంచి గాలులు వీచే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ 5 సాయంత్రం నుండి క్రమంగా గాలుల తీవ్రత తగ్గుతుందన్నారు. అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికారులందరికీ అవసరమైన సూచనలను జారీ చేశామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మురమళ్ల వ్యవసాయ పంట కాలువ వద్ద జెసిబితో పని జరుగుతున్నందున శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని ఐ.పోలవరం మండల అసిస్టెంట్ ఇంజినీర్ గంటా సోమేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మురమళ్ల, కొమరగిరి గ్రామాల్లో ఆక్వా చెరువులకు, గహలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహరించాలన్నారు.




పథకాల డిస్‌ప్లేబోర్డు ప్రారంభించిన ఎంపిపి భవాని

వేగాయమ్మ పేటలో 'పల్లెకు పోదాం'


ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి ప్రభుత్వం చేపట్టిన 'పల్లెకు పోదాం' కార్యక్రమం శుక్రవారం వేగాయమ్మ పేట గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని అన్నారు.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఏకైక సిఎం జగన్ అనికొనియాడారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబటి తుకారాం అధ్యక్షత వహించారు. మండల కన్వీనర్ పలివెల నాగరాజు కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు గ్రామస్తులు పాల్గొన్నారు.


కార్టూ'నిజం'



ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన



అమలాపురం జరిగిన ర్యాలీలో పాల్గొన్న అధికారులు తదితరులు



కాట్రేనికోనలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న పిహెచ్‌సి సిబ్బంది, హైస్కూల్‌విద్యార్థులు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎయిడ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలుచోట్ల అవగాహనా ర్యాలీలు నిర్వహించారు.

అమలాపురం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కలెక్టర్, ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు సాయి రాజ్ సాత్విక్ తో కలిసి పాల్గొని అల్పాహారాన్ని ఆరగించారు. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల ప్రతి ఒక్కరు సేవాతత్పరతతో ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మాట్లాడారు. బాధితులకు జల్లి సుజాత, ఒంటెద్దు వెంకన్న నాయుడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ కూర్చిన 40 మంది బాధితులకు రూ.2 వేలు విలువచేసే డ్రై ఫ్రూట్స్ రెండు టవల్స్ ఒక దుప్పటి టూత్ బ్రష్, పేస్టు కందిపప్పు2 సబ్బులతో కూడిన పోషకాహార కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో . డి ఎం అండ్ హెచ్ఒ ఎం.దుర్గారావు దొర ఆర్‌డిఒ జి.కేశవర్ధన్ రెడ్డి, రెడ్ క్రాస్ ఛైర్మన్ ఢిల్లీ నారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్‌వి భరతలక్ష్మి తదితరులు పాల్గొన్నా రు. అమలాపురం స్థానిక వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్‌లో భాగం గా ఎయిడ్స్ డే నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డ్ లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్ నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, సేవారత్న కరాటం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎయిడ్స్ డే ను నిర్వహించారు విద్యార్థులు ఎఐడిఎస్ అక్షరాల ఆకారంలో కూర్చొన్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** హెచ్ఐవి రోగులపట్ల వివక్షత చూపకుండా సేవలందించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేగుళ్ళ నారాయణబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ డి. నాగలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఆస్పత్రి వైద్యులు, అభివద్ధి కమిటీ మెంబర్ యరమాటి వెంకట్రాజుతో కలిసి ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీలో వైద్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ బావన, డాక్టర్ ప్రసన్నా, పిఎంపి అసోసియేషన్ నాయకులు ప్రిస్కిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **అయినవిల్లి** ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అందరూ సమిష్టిగా సహకరించాలని అయినవిల్లి సిహెచ్‌సి వైద్యాధికారులు బి. మంగాదేవి, పి సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని ఆయా పీహెచ్‌సీల పరిధిలో వైద్యారోగ్య సిబ్బంది బారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. సిహెచ్ఒ జియన్ఎస్.రాంబాబు, సూపర్‌వైజర్లు పి.ప్రసాద్రావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రత్యేక కషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అందరూ సమిష్టిగా సహకరించాలని ఆలమూరు సిహెచ్‌సి వైద్యాధికారి పి.గోపిరామ్, చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సిల వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి, ఆర్.మల్లిఖార్జున్, డి.సాయి కిషోర్ అన్నారు. ఆయా సిహెచ్‌సి, పిహెచ్‌సిల పరిధిలో వైద్యారోగ్య సిబ్బంది ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ప్రిన్సిపల్ ఎస్‌వి.ప్రసాదరెడ్డి, సిహెచ్ఒ పి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి.సూర్యనారాయణ, పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని అంగర పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రత్నకుమారి, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు తదితరులు, పాల్గొన్నారు. **కాట్రేనికోన** నేటి సమాజంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాట్రేనికోన పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.లిఖిత అన్నారు. పిహెచ్‌సి ఆధ్వర్యంలో జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు, సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గేర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని వైద్య అధికారిని యోగితా లక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ బి.సంపూర్ణ, ఫార్మసిస్ట్ సత్యనారాయణ మరియు ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఎస్. యానాం పిహెచ్‌సి ఆధ్వర్యంలో సరిపల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, మాజీ సర్పంచ్ గెద్దం సురేష్ బాబు, ఇఒపిఆర్‌డి కెఎస్ఒ.గౌరీకుమారి, పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు, ఆరోగ్య విస్తరణాధికారి వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బైక్‌ను ఢీ కొన్న ఆటో

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రధాన రహదారిలో శుక్రవారం బైకుపై వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. పుల్లేటికుర్రు వాటర్ ప్లాంట్‌కు చెందిన ఆటో అంబాజీపేట నుంచి పుల్లేటికుర్రు వైపు వెళుతోంది. ప్రధాన మలుపు పుల్లేటికుర్రులో తాపీ పని ముగించుకున్న కుసుమ చంద్రరావు తిరిగి కె.పెదపూడి ఇంటికి వెళుతుండగా ఎదురుగా ఆటో అతనిని ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతనిని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించి చికిత్స కోసం అమలాపురం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు సాయిబాబా గుడి సమీపంలో నివాసం ఉంటున్న ఎన్.లక్ష్మణరావు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు శుక్రవారం గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మణరావు నివాసానికి వెళ్లి పరిశీలించగా తీవ్ర రక్తస్రావంతో లక్ష్మణరావు మృతి చెందినట్లు గుర్తించారు. లక్ష్మణరావు గత నాలుగు రోజుల క్రితమే మరణించి ఉంటాడని అనుమానిస్తున్నారు. లక్ష్మణరావు కాకినాడలోని ఒక పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. భార్య అశ్వినితో వివాదం కారణంగా వేరువేరుగా ఉంటున్నారు. లక్ష్మణరావుకి అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. పిఠాపురం సిఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

బావిలోకి దూకి వివాహిత ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన కొత్తపల్లి మండలం కుతుకుడుమిల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుతుకుడుమిల్లిలో వెంకటలక్ష్మి భర్త కొండా బాబుతో కలిసి నివాసం ఉంటోంది. ఉంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం వెంకటలక్ష్మి బావిలోకి దూకిన విషయం తెలియడంతో ఎస్ఐ స్వామి నాయుడు సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని నిచ్చెన సాయంతో ఆమెను బయటకు తీసి కాపాడారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేటలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం శుక్రవారం ఉదయం నీలాద్రిరావు పేట నుంచి సైకిల్‌పై జగ్గంపేట వస్తుండగా మార్గం మధ్యలో స్థానిక అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బైకు ఢీకొని ఆ దారిలో వెళ్తున్న మహిళలపై పడ్డాడు. ఆ మహిళ తలకు రక్తపు గాయాలు కాగా సత్యనారాయణ ఎడమ మోకాలు వద్ద రక్తపు గాయాలయ్యాయి. సత్యనారాయణను 108 అంబులెన్స్‌లో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి, గాయాలతో ఉన్న మహిళను జగ్గంపేటలోని సాయి ఆస్పత్రికి తరలించారు.

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక దుమ్ములపేటలో విషాదం నెలకొంది. ఫిషరీస్ ఎడి కరుణాకర్ రావు, సొసైటీ పెద్దలు దుర్గారామ్ తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం గరగ వీరమణికి చెందిన ఫైబర్ బోటులో సుమారు 9 మంది వేటకు వెళ్లారు. గురువారం అంతా వేటాడి సాయంత్రం అందరూ బోట్‌లో విశ్రమించగా శుక్రవారం ఉదయం చూసేసరికి దూడ దుర్గాప్రసాద్ (27) కనిపించలేదన్నారు. రాత్రి సమయంలో కాలకృత్యాల నిమిత్తం లేచి కాలుజారి సముద్రంలో పడిపోయి ఉండవచ్చన్నారు. సెల్ ఫోనుకు సిగ్నల్ అందని సుదూర ప్రాంతంలో ఉండడంతో బోటులో ఉన్న మిగతా ఎనిమిది మంది సిగ్నల్ అందే ప్రాంతానికి వచ్చి సమాచారం ఇచ్చారన్నారు. తీరం నుంచి బోట్స్‌లో మత్స్యకారులు వెళ్లి గాలిస్తున్నారన్నారు. దుర్గా ప్రసాద్‌కు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారన్నారు.

లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షునిగా సూరిబాబు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షునిగా గంధం సూరిబాబు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన యూనియన్ అసోసియేషన్ ఎన్నికలలో సూరిబాబు రెండోసారి అత్యధిక మెజార్టీతో ఎంపికయ్యారు. ఆయనకు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, ఉండమట్ల నారాయణ, అల్లంపల్లి కిషోర్, కూసు అబ్బు, ఉండమట్ల కాపు, పంతం ఏడుకొండలు, గనిశెట్టి సత్తిబాబు, యూనియన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సూరిబాబు మాట్లాడుతూ యూనియన్ అభివద్ధికి తన వంతు కషి చేస్తానన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయం అవరణలో శుక్రవారం ఎంపిడిఒ జె.రాంబాబు అధ్యక్షతన జాతీయ ఉపాధి హామీ చట్టంలో చేపట్టిన పనుల పై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఉపాధి హామీ చట్టంలో భాగంగా చేపట్టిన సామాజిక తనిఖీలలో పలు అవకతవకలను తనిఖీ అధికారులు గుర్తించారు. డిఆర్‌పిలు నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో వివిధ పనుల్లో జరిగిన లోపాలను గుర్తించి నోటు రూపంలో వివరించారు. ఈ సామాజిక తనిఖీలో అంబుడ్స్‌మెన్ ఎం.జ్యోతి, విజిలెన్స్ అధికారి కె.భీమేశ్వరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ కె.సత్యనారాయణ, పలువురు అధికారులు, ఎంపిపి కోలా గంగా భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, గ్రామీణ పథకాల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎ షంషీ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ కె.వెంకటేశ్వర ప్రసాద్, హౌసింగ్ ఎఇ వై.వెంకటేశ్వరరావులతో కలిసి సచివాలయ ఇంజి నీరింగ్ అసిస్టెంట్లకు సమీక్ష నిర్వహించారు.

విద్యతోనే అభివృద్ధి: మంత్రి విశ్వరూప్


నూతన సచివాలయం వద్ద మంత్రి విశ్వరూప్ తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసిస్తే అభివద్ధి అనేది సాధ్యపడుతుందని, ఆ దిశగా సిఎం జగన్ విద్యా వ్యాప్తికి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి ఎంతో ప్రాధాన్యత నిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సవరప్పాలెం, వన్నె చింతలపూడి గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా సవరప్పాలెంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులైన రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం వన్నె చింతలపూడి గ్రామంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులైన రూ.40 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్‌బాబు, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, సర్పంచులు సత్తి నాగేశ్వరమ్మ, నక్క కృష్ణవేణి, బొంతు గోవింద్ శెట్టి, వైసిపి నాయకులు మామిళ్ళపల్లి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దీర్ఘకాలిక పంట రుణాలపై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏసుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్యాం బాబు మాట్లాడుతూ రైతుల కమతాలు చిన్నవి కావడంతో దీర్ఘకాలిక రుణాలు తక్కువగా తీసుకుంటున్నారన్నారు. నాబార్డు డిజిఎం స్వామినాయుడు మాట్లాడుతూ ఆహార ధాన్యాలు నిల్వ చేసుకునేందుకు గొడౌన్లు, శీతల గిడ్డంగులు తదితర వాటికి రాయితీ, రుణ సదుపాయం పొందవచ్చునన్నారు. మండల ప్రత్యేక అధికారి, పశు వైద్యాధికారి ఓ.రామకృష్ణ మాట్లాడుతూ డైరీ లు, కోళ్ల ఫారాలు తదితర వాటికి పశు సంవర్ధక శాఖ ఇస్తున్న రాయి తీలు, రుణాలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యవ సాయ అధికారి బోసు బాబు మాట్లాడుతూ ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు కొనుగోలుకు రాయితీ, రుణ సదుపాయం పొందవచ్చునన్నారు.


అమలాపురంలో నినాదాలు చేస్తున్న నియోజకవర్గ సర్పంచులు

ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, పంచాయతీరాజ్ వ్యవస్థని కాపాడటం కోసం పార్టీలకు అతీతంగా సర్పంచ్ లు అందరూ కషి చేయాలని నియోజకవర్గంలోని పలువురు సర్పంచ్‌లు కోరారు. శుక్రవారం అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీహాల్ నందు అమలాపురం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు పెద్దిరెడ్డి రామచంద్రరావు అధ్యక్షతన నియోజకవర్గ సర్పంచుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగబత్తుల శాంతి కుమారి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలాది బుచ్చిరాజు, అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్పంచుల సమైక్య ఇన్చార్జ్ అధ్యక్షురాలు చెల్లిబోయిన హెలిన పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14,15 ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించి పంచాయితీలో మౌలిక సదుపాయాలను కల్పించకుండా ఆటంకపరుస్తోందన్నారు. ఈనెల 11న కాకినాడలో జరగబోయే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సమా వేశానికి మాజీ సిఎం నారా చంద్రబాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని సర్పంచుల సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. సర్పంచులు అందరూ హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచుల సమైక్య ప్రధాన కార్యదర్శి ఇసుక పట్ల జయమణి, ఉపాధ్యక్షులు సాధనాల వెంకటరావు, సిక్కం పెదబాబు, తోట శ్రీదేవి, చిట్టి నీడి శ్రీదేవి, గానాల భారతి, పరమట శ్యామ్, నక్క రాజారత్నం నాగవాణి, రావూరి వెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పంచాయతీ రాజ్ వ్యవస్థను కాపాడుకోవాలని నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు, కపిలేశ్వరపురం సర్పంచ్ శాకా శ్రీనివాస్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సర్పంచుల అధ్యక్షురాలు హెలీనాతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 11న ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ కాకినాడకు మాజీ సిఎం చంద్రబాబు రానున్నరన్నారనిసర్పంచ్‌ల సమస్యలు ఆయన దష్టికి తీసుకెళతామన్నారు. అనంతరం గ్రామ వికాసపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కంచర్ల చంద్రశేఖర్, వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాసు, కౌన్సిలర్ లు గుండు రామతులసి తాతరాజు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి -అమలాపురం

విజయవాడలో జాతీయ స్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలో అమలాపురం నకు చెందిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రశంసలు అందుకుని, జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల డైరెక్టర్ నంద్యాల మనువిహార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయ బందాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.కమల కుమారి తదితరులు అభినందించారన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 20రకాల సంక్షేమ పథకాలపై జిల్లా పంచాయతీ అధికారి వి.కష్ణకుమారి ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం కొమరగిరి పంచాయితీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీ ఎస్.ఎస్.ఫణికుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వరసాల విజయ చాముండేశ్వరి అధ్యక్షతన జరిగింది. డిఎల్‌పిఒ పి.బొజ్జిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరీబాయ్ జయంతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం


ఈశ్వరీబాయ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో స్థానిక బుద్ధపార్కు అవరణలో శుక్రవారం ఆర్‌పిఐ నాయకుడు శరత్ ఆధ్వర్యంలో ఈశ్వరి భాయ్ 105వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ జిల్లా కార్యదర్శి చికురుమిల్లి శ్రీనివాస్ పాల్గొని డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఈశ్వరి భాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరి భాయ్ సేవలను మననం చేసుకుంటూ అతి సామాన్య కుటుంబంలో జన్మించి అంటరానితనం స్త్రీ పురుష వివక్షతల పై పోరాడరన్నారు. కార్యక్రమంలో కాశి సత్యనారాయణ మూర్తి ఎం వి సూర్జుమ్ దేవరపల్లి ఏడుకొండలు దాసరి సత్యనారాయణ రేవు త్రిమూర్తులు తో పాటు పలువురు పాల్గొన్నారు.


కామనగరువులో మాట్లాడుతున్న సర్పంచ్ అరుణకుమారి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని కామనగరువు సర్పంచ్ నక్కా అరుణ కుమారి అన్నారు. కామనగరువు సచివాలయ2 పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే కార్యక్రమాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు పందిరి శ్రీహరి, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంగేటి డోలమణ, ఎంపిటిసి సభ్యురాలు మెండు గంగాభవాని, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** నగరం గ్రామ సచివాలయం-2 లో మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపికి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సంక్షేమ పథకాలు పంపిణీ వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జక్కంపూడి వాసు, జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి రాంబాబు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అమలాపురం

నక్కారామేశ్వరానికి చెందిన కొప్పడి రాంబాబు కుమార్తె అనారోగ్య సమస్యను రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. మంత్రి విశ్వరూప్ సాయంతో సిఎం జగన్‌ను చిన్నారి తల్లిదండ్రులు కలిసి విన్నవించారు. ఆ పాప వైద్యానికి కావలిసిన మొత్తం రూ.1 కోటిని సిం మంజూరు చేశారు. పాప పూర్తి ఆరోగ్యంతో ఉండడటంతో సిఎం జగన్ సహాయానికి కృతజ్ఞతతో మళ్లీ ఆయన ముఖ్యమంత్రి కావాలి అని కోరుతూ శనివారం నుంచి అమలాపురం నుంచి శబరిమ పాదయాత్ర చేయనున్నట్టు తెలిపారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో 'సివి రామన్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్ఒఎఫ్ ఫౌండేషన్ వారి ఐఇఒ ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ ఒలింపియాడ్ పరీక్షలలో సర్ సివి రామన్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యద్భుతమైన ర్యాంకులు సాధించారనిస్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు శుక్రవారం తెలిపారు. వీరంతా సెకండ్ లెవెల్ లో జరగబోయే పరీక్షకు అర్హత సాధించారన్నారు. విజేతలైన జి.సంజనా దేవి ఇంటర్నేషనల్ ర్యాంక్ 178, బి.వేదిక ఇంటర్నేషనల్ ర్యాంక్ 356, మోరం దివిజ ఇంటర్నేషనల్ ర్యాంక్ 486 సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె. పెద్దిరాజు, సత్య కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌కు అవార్డు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డును పామర్రు ఆరోగ్య కేంద్రానికి చెందిన వివివి.త్రిమూర్తులు శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అందజేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో త్రిమూర్తులు కు ఈ అవార్డును కలెక్టర్ అందజేశారు. అవార్డు అందుకున్న త్రిమూర్తులు ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది అభినందించారు.

అక్రమ తవ్వకాలపై గవర్నర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-మండపేట

నియోజకవర్గంలో జరుగుతున్న గ్రావెల్, ఇసుక అక్రమ తవ్వకాలు తదితర అంశాలపై గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, ఒక ప్రజా ప్రతినిధి అడుగడుగునా ప్రజలను భయభ్రాంతులకు గురి చెయ్యడమే కాకుండా అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కేశవరం గ్రావెల్, కపిలేశ్వరపురం ఇసుక తవ్వకాలు, ప్రయివేట్ స్కూలు వివాదాలే నిదర్శనమన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాలాబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు నర్సాపురం వాసులు 'భాగవతుల సత్యనారాయణ మూర్తి అన్నపూర్ణ దంపతులు జ్ఞాపకార్థం కుమారుడు లక్ష్మి నర్సింహమూర్తి, పద్మావతి దంపతులు శుక్రవారం రూ.10 వేలు విరాళం అందించినట్టు ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాతలకు స్వామి వారి చిత్రపటం, ప్రసాదం ఆలయ సి బ్బంది మరియు ధర్మ కర్తలు అంద చేశారు.


పి.గన్నవరం హైస్కూల్లో వంట పాత్రలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పి.గన్నవరం హైస్కూల్లో గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంజూరైన వంట పాత్రలను శుక్రవారం మధ్యాహ్న బోజన నిర్వాహకులకు అందజేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో వైవి.పాలెంలో పెరుగులంక భూములను 75 మంది లబ్ధిదారులకు అయిదు సంవత్సరాల పాటు లీజు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎమ్.భారతి, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, ఎంఇఒ-1 కె.హెలీనా, సర్పంచ్ సమాఖ్య అధ్యక్షులు టి.బంగారునాయుడు, సొసైటీ ఛైర్‌పర్సన్ వై.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక బస్ డిపో నందు శుక్రవారం మాదక ద్రవ్యాల రవాణా నిర్మూలన పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్‌టిసి సిబ్బంది జిల్లాలో వివిధ డిపోల నుంచి హాజరైన లాజిస్టిక్స్ కౌంటర్ ఆపరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్‌పి యస్.ఖాదర్ బాషా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి పి.విజయసారధి, ఎస్ఐబి డిఎస్‌పి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు ఏర్పాటు చేయడం హర్షణీయం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వాణిమహల్ సెంటర్లో మహనీయులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయడం హర్షణీయమని ఎంఆర్‌పిఎస్ నాయకులు దూళి జయరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుతో భావితరాలకు స్ఫూర్తి దాయకంగా వుంటుందన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

వర్షపు నీరు మళ్లింపునకు చర్యలు

ప్రజాశక్తి-ఆలమూరు

చొప్పెల్ల గరువు చెరువు వద్ద రోడ్డును చిన్నపాటి వర్షానికి నీరు ఆక్రమించడంతో వహనదారులు అవస్థలు పడుతున్నారు. దీంతో స్పందించిన ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, సర్పంచ్ దంగేటి చంద్రకళ, వైసిపి నేత దంగేటి బాపనయ్య, కార్యదర్శి శ్యామ్ సుందర్ ల ఆధ్వర్యంలో ఆ నీటిని మళ్లించేందుకు శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారు మాట్లాడుతూ గతంలో ఉన్న పంట బోదె మూసుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. దీంతో యుద్ధప్రాతిపదికన రెండు జేసిబిలతో మూసుకున్న బోదెను తవ్వుతున్నట్లు ఆయన తెలిపారు. ఇది స్థానిక చెరువు నుండి రైతుల పొలాల మీదుగా బోను మార్గం వరకు సుమారు కిలోమీటరు పొడవు ఉందన్నారు. ఈ బోదె పనులు పూర్తి చేసి మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకున్నామని వారు అన్నారు.